
SBJ NEWS
స్వర్ణ భారతజ్యోతి

www.swarnabharathajyothi.com

# స్వర్ణ భారతజ్యోతి

తెలుగు దినపత్రిక

APTEL/2007/20124




రంగారెడ్డి | సంపుటి: 20 | సంచిక:84 | శుక్రవారం 4 సెప్టెంబర్ 2026 | పేజీలు:08 | వెల:రూ4/-

## స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ

- రిట్ పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- ఎన్నికల ఫలితాలను ఎలక్షన్ పిటిషన్ ద్వారానే సవాలు చేయాలని స్పష్టం
- కొలత్తూర్ ఓటమిపై స్టాలిన్ న్యాయపోరాటానికి ఎదురుదెబ్బ



, సెప్టెంబర్ 3. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కే. స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ త గిలింది. తన సొంత నియోజకవర్గమైన కొలత్తూ_ర్‌లో ఎదురైన ఓటమిని సవాలు చేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈవీఎంలు, వీవీపాట్ స్లిప్పులను మళ్లీ లెక్కించి ప్రత్యర్థి విజయాన్ని రద్దు చేయాలని కోరుతూ స్టాలిన్ న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికీ, ఆ యనకు అనుకూలంగా తీర్పు రాలేదు. ఎన్నికల ఫలితాలకు సంబంధించిన వివాదాలను చట్టం నిర్దేశించిన ప్రత్యేక విధానాల ద్వారానే పరిష్కరించాల్సి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా

## గద్వాల విజయలక్ష్మి

- క్యాబినెట్ హోదాతో కీలక నియామకం
- చిన్నారెడ్డి స్థానంలో బాధ్యతలు
- మహిళా కమిషన్ పదవికి రాజీనామా
- నెరెళ్ల శారదకు మహిళా కమిషన్ చైర్‌పర్సన్ బాధ్యతలు



హైదరాబాద్. సెప్టెంబర్ 03.

తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా గద్వాల విజయలక్ష్మిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ పదవికి క్యా బినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్ప టివరకు ఈ బాధ్యతలు నిర్వహించిన చిన్నారెడ్డిని పదవి నుంచి తప్పించి ఆయన స్థానంలో గద్వాల విజయలక్ష్మిని నియమించారు.




## ఉచిత పోలీసు కోచింగ్ శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

- నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలే లక్ష్యం
- పట్టుదలతో కృషి చేస్తే విజయం సాధ్యం
- అభ్యర్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం
- శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచన

ఖమ్మం , సెప్టెంబర్ 3.

నిరుద్యోగ యువతీ యువకులు పట్టుదలతో కృషి చేసి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉద్యోగులుగా, అధికారులుగా స్థిరప గలరని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రామకృష్ణ ఫంక్షన్ హాల్‌లో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, రైట్ ఛాయిస్ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఉచిత పోలీసు కానిస్టేబుల్, ఎస్సై కోచింగ్




### స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన

## సీఎం రేవంత్ రెడ్డి

- రూ.620 కోట్ల వ్యయంతో నిర్మితమైన 3.2 కిలోమీటర్ల ఫ్లైఓవర్ నగర ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం దిశగా కీలక అడుగు
- ఫోటో ప్రదర్శనను పరిశీలించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్, , సెప్టెంబర్ 3.

హైదరాబాద్ నగర మౌలిక వసతుల అభివృద్ధిలో మరో కీలక ఘట ్టంగా చంచల్‌గూడ -- సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజలకు వేగవంతమైన రవాణా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఫ్లైఓవర్ ప్రారంభంతో పాత న గర ప్రాంత ప్రజలకు ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రాక పోకలు మరింత సులభతరం కానున్నాయి.రూ.620 కోట్ల వ్యయంతో

### నేడు భద్రాచలంకు రెవెన్యూ మంత్రి పొంగులేటి రాక.

భద్రాచలం, సంక్రాంతి న్యూస్, సెప్టెంబర్ 3.

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం భద్రాచలంలో పర్యటించనున్నారు.అధికారిక షెడ్యూల్ ప్రకారం ఉదయం 7.20 గంటలకు బూర్గంపహాడ్ మండలం సారపాక లోని ఐటీసీ అతిథి గృహం నుంచి మంత్రి రోడ్డు మార్గంలో బయలుదేరి 7.30 గంటలకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చేరుకుంటారు.



### కొండా సురేఖ బర్తరఫ్‌కు

## సీఎం సిఫార్సు



- గవర్నర్‌కు లేఖ పంపిన రేవంత్ రెడ్డి
- రాజీనామాకు నిరాకరించడంతో కీలక నిర్ణయం
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి చిన్నారెడ్డి తొలగింపు



### కొండా సురేఖకు కేఏ పాల్

## బహిరంగ ఆహ్వానం

- ప్రజాశాంతి పార్టీలో చేరాలని సూచన
- కాంగ్రెస్‌లో బీసీ నేతలకు ప్రాధాన్యం లేదని విమర్శ
- సురేఖకు తగిన గౌరవం ఇస్తామని హామీ

### విద్యార్థుల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం

## నాశనం చేసింది

- ఎన్. రామచందర్ రావు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్
- 40 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న ఆరోపణ
- సచివాలయానికి వెళ్లి విద్యార్థుల గోడును వినిపించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు



# స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ

**- రిట్ పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం**
**- ఎన్నికల ఫలితాలను ఎలక్షన్ పిటిషన్ ద్వారానే సవాలు చేయాలని స్పష్టం**
**- కొలత్తూర్ ఓటమిపై స్టాలిన్ న్యాయపోరాటానికి ఎదురుదెబ్బ**

**చెన్నై, సెప్టెంబర్ 3.** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కే. స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తన సొంత నియోజకవర్గమైన కొలత్తూర్‌లో ఎదురైన ఓటమిని సవాలు చేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈవీఎంలు, వీవీపాట్ స్లిప్పులను మళ్లీ లెక్కించి ప్రత్యర్థి విజయాన్ని రద్దు చేయాలని కోరుతూ స్టాలిన్ న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికీ, ఆయనకు అనుకూలంగా తీర్పు రాలేదు. ఎన్నికల ఫలితాలకు సంబంధించిన వివాదాలను చట్టం నిర్దేశించిన ప్రత్యేక విధానాల ద్వారానే పరిష్కరించాల్సి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. కొలత్తూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో టీవీకే అభ్యర్థి వి.ఎస్. బాబు చేతిలో 8,795 ఓట్ల తేడాతో స్టాలిన్ పరాజయం పాలయ్యారు. ఎన్నికల్లో ఈవీఎంలు, వీవీపాట్‌ల వినియోగంలో అవకతవకలు జరిగాయని, కొన్ని యంత్రాలు అభ్యర్థి పేరును సరిగా గుర్తించడంలో విఫలమయ్యాయని ఆరోపిస్తూ ఆయన తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. వీవీపాట్ స్లిప్పులను శాతం వందకు వంద లెక్కించి, ఫలితాలను పునఃసమీక్షించి తనను విజేతగా ప్రకటించాలని కోర్టును కోరారు.అయితే కేంద్ర ఎన్నికల సంఘం తరఫున హాజరైన న్యాయవాదులు స్టాలిన్ పిటిషన్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 329(బి), ప్రజాప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం ఎన్నికల ఫలితాలను కేవలం ఎన్నికల పిటిషన్ ద్వారానే సవాలు చేయాలని, సాధారణ రిట్ పిటిషన్‌కు ఈ విషయంలో అవకాశం లేదని కోర్టుకు వివరించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తైన తర్వాత ఫలితాలపై అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన ఎన్నికల పిటిషన్ మార్గాన్నే అనుసరించాలని వాదించారు. ఈ వాదనలపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎ. ధర్మాధికారి, న్యాయమూర్తి జి. అరుళ్ మురుగన్‌లతో కూడిన ధర్మాసనం ఎన్నికల వివాదాల పరిష్కారానికి ప్రత్యేక చట్టపరమైన వ్యవస్థ ఇప్పటికే ఉందని పేర్కొంది. ఎన్నికల ఫలితాలను సవాలు చేయడానికి రిట్ పిటిషన్ సరైన మార్గం కాదని స్పష్టం చేస్తూ స్టాలిన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో ఎన్నికల ఫలితాల పునఃపరిశీలనకు ఆయన చేసిన ప్రయత్నానికి న్యాయస్థానంలో ఎదురుదెబ్బ తగిలింది.మద్రాస్ హైకోర్టు తీర్పుతో కొలత్తూర్ ఎన్నికల ఫలితాలపై కొనసాగుతున్న రాజకీయ, న్యాయ చర్చలకు కొత్త మలుపు తిరిగింది. ఎన్నికల ఫలితాలను సవాలు చేసే అంశంలో రాజ్యాంగ, చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని ఈ తీర్పు మరోసారి గుర్తు చేసింది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివాదాలపై భవిష్యత్తులో వచ్చే కేసుల్లో కూడా ఈ తీర్పు ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. స్టాలిన్‌కు ఇది రాజకీయంగానే కాకుండా న్యాయపరంగానూ ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. ఎన్నికల ఫలితాలపై తన అభ్యంతరాలను కొనసాగించాలనుకుంటే, చట్టం సూచించిన విధంగా ఎన్నికల పిటిషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని న్యాయవర్గాలు చెబుతున్నాయి. దీంతో కొలత్తూర్ ఎన్నికల వివాదంలో తదుపరి అడుగు ఏమిటన్న దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# కొండా సురేఖకు కేఏ పాల్ బహిరంగ ఆహ్వానం

**హైదరాబాద్, సెప్టెంబర్ 3.** తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ వ్యవహారం రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న వేళ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ చేసిన వ్యాఖ్యలు కొత్త ఆసక్తిని రేకెత్తించాయి. కొండా సురేఖ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్న ప్రచారం నేపథ్యంలో ఆమెకు కేఏ పాల్ బహిరంగ ఆహ్వానం పలికారు. ప్రజాశాంతి పార్టీ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, ఇతర పార్టీల వైపు చూడకుండా తమ పార్టీలో చేరాలని సూచించార ు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యల అనంతరం కాంగ్రెస్‌లో రాజకీయ పరిణామాలు వేగంగా మారాయి. క్రమశిక్షణా కమిటీ నివేదిక, అధిష్ఠానం జోక్యం, మంత్రి పదవిపై అనిశ్చితి వంటి పరిణ మాలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలోనే కేఏ పాల్ స్పందిస్తూ కాంగ్రెస్‌లో కొంతమంది వర్గాలకే ప్రాధాన్యం దక్కుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకుల పదవులు సురక్షితంగా ఉంటాయని, బీసీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన నేతల పదవులకు మాత్రం ఎప్పుడూ ప్రమాదం పొంచి ఉంటుందని కేఏ పాల్ విమర్శించారు. బీసీ నాయకులకు కాంగ్రెస్‌లో తగిన గుర్తింపు, అవకాశాలు లభించడం లేదని ఆయన ఆరోపించారు.

## నేడు భద్రాచలంకు రెవెన్యూ మంత్రి పొంగులేటి రాక

**భద్రాచలం, ఎ సెప్టెంబర్ 3.** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం భద్రాచలంలో పర్యటించనున్నారు. అధికారిక షెడ్యూల్ ప్రకారం ఉదయం 7.20 గంటలకు బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఐటీసీ అతిథి గృహం నుంచి మంత్రి రోడ్డు మార్గంలో బయలుదేరి 7.30 గంటలకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చేరుకుంటారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. అనంతరంఉదయం 8.10 గంటలకు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై నిర్వహించే సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. 8.40 గంటలకు భద్రాచలం నుంచి బయలుదేరి, 9 గంటలకు బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చేరుకుంటారు.

# కొండా సురేఖ బర్తరఫ్‌కు సీఎం సిఫార్సు

**- గవర్నర్‌కు లేఖ పంపిన రేవంత్ రెడ్డి**
**- రాజీనామాకు నిరాకరించడంతో కీలక నిర్ణయం**
**- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి చిన్నారెడ్డి తొలగింపు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 3.** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సిఫార్సు చేశారు. ఇందుకు సంబంధించిన లేఖను గవర్నర్‌కు పంపించారు. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గవర్నర్ ఆమోదం తెలిపిన వెంటనే కొండా సురేఖ మంత్రి పదవి నుంచి అధికారికంగా తప్పుకోనున్నారు. అనంతరం ఆమె ఎమ్మెల్యేగా మాత్రమే కొనసాగనున్నారు. ఇటీవల కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యవహారంపై పార్టీ క్రమశిక్షణ కమిటీ సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అనంతరం ఆమె నుంచి వివరణ తీసుకుని నివేదికను అధిష్ఠానానికి పంపింది. ఈ నేపథ్యంలో సురేఖను స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని పార్టీ పెద్దలు సూచించినట్లు తెలిసింది. అయి తే ఆమె అందుకు అంగీకరించకపోవడంతో బర్తరఫ్ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

**- ఢిల్లీలో నాటకీయ పరిణామాలు**

గత రెండు రోజులుగా ఢిల్లీలో జరిగిన పరిణామాలు కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ రేపాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమైన కొండా సురేఖ తన వాదనలు వినిపించారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయడం సరికాదని, తనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటే ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారాన్ని కూడా పరిశీలించాలని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే అధిష్ఠానం చివరకు కఠిన నిర్ణయానికే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

**- సీఎం నిర్ణయంతో ముగిసిన వివాదం**

కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలన్న అంశం గత కొంతకాలంగా కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది. ఆమె రాజీనామా చేసేందుకు నిరాకరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నేరుగా గవర్నర్‌కు లేఖ రాయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో మంత్రి పదవి కొనసాగింపుపై నెలకొన్న అనిశ్చితికి తెరపడినట్లైంది. ఈ పరిణామం తెలంగాణ కాంగ్రెస్‌లో క్రమశిక్షణ అంశంపై పార్టీ అధిష్ఠానం కఠిన వైఖరిని ప్రతిబింబిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**- కీలక పదవుల్లో మార్పులు**

ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు కీలక నియామకాలను ప్రకటించింది. తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి జి. చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించింది. అలాగే తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ కొత్త చైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారదను ప్రభుత్వం నియమించింది. ఇటీవల పార్టీ నేతల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో ఈ మార్పులు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

**- తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త చర్చ**

కొండా సురేఖ బర్తరఫ్ అంశం తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త చర్చకు దారితీసింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవన్న సంకేతాన్ని అధిష్ఠానం పంపిందని నేతలు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కొండా సురేఖ తదుపరి రాజకీయ అడుగులు ఎలా ఉంటాయన్న అంశంపై కూడా ఆసక్తి నెలకొంది. ఆమె భవిష్యత్ వ్యూహం, పార్టీ స్పందనపై రాజకీయ వర్గాలు దృష్టి సారించాయి.

## విద్యార్థుల భవిష్యత్తును ...
# కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేసింది

**హైదరాబాద్, సెప్టెంబర్ 03.** తెలంగాణలో 40 లక్షల మంది విద్యార్థుల జీవితా లను కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేసిందని భా రతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ చందర్ రావు ఆరోపించారు. ఫీజు రీయిం బర్స్ మెంట్ బకాయిలుగా ఉన్న రూ.15 వేల కోట్లను విడుదల చేయకపోవడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవక శాలను కూడా కోల్పోతున్నారని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్య వహరిస్తోందని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల సమస్యపై తాను అనేకసార్లు ప్ర భుత్వ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని రామచందర్ రావు పేర్కొన్నారు. విద్యా ర్థుల తరఫున నిరాహార దీక్ష చేపట్టడంతో పాటు ముఖ్యమంత్రికి లేఖలు కూడా రాశానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల నుంచి సేకరించిన 8 లక్షల సంతకాలతో కూడిన వినతిపత్రాలను ప్రభు త్వానికి అందజేసినా సమ స్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరి ంచడ ంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరో పించారు. విద్యా రం గానికి అత్యం త ప్రా ధాన్యం ఇవ్వాలి ్సన ప్రభుత్వం, విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేసిందని విమ ర్శించారు. బకాయి లు విడుదల కాకపో వడంతో అనేక మం ది విద్యా ర్థులు తమ చదువులను కొన సాగి ంచలేకపోతు న్నారని, మరికొందరు ఉద్యోగ అవకాశా లను కోల్పోతున్నారని అన్నారు. ప్రభ ు త్వం స్పం దించ కపోవడం వెనుక అహంకార ధోర ణి కనిపి స్తోం దని రామచందర్ రావు వ్యాఖ్యాని ంచారు. వి ద్యా ర్థుల ఆవేదనను పట్టించుకోకుండా వ్యవహరిం చ డం కాంగ్రెస్ పార్టీ విద్యార్థి వ్యతిరేక మనస్తత్వా నికి నిదర్శనమని ఆరోపించారు. విద్యా ర్థుల సమ స్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం కనీస చిత్తశు ద్ధి చూపడం లేదని విమర్శించారు.

## స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 3.** హైదరాబాద్ నగర మౌలిక వసతుల అభివృద్ధిలో మరో కీలక ఘట్టంగా చంచల్‌గూడ -- సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజలకు వేగవంతమైన రవాణా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఫ్లైఓవర్ ప్రారంభంతో పాతనగర ప్రాంత ప్రజలకు ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.రూ.620 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ స్టీల్ ఫ్లైఓవర్ మొత్తం 3.2 కిలోమీటర్ల పొడవుతో రూపొందించబడింది. హైదరాబాద్‌లో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్మించిన ఈ ప్రాజెక్టు నగర రవాణా వ్యవస్థకు గణనీయమైన ఊతమివ్వనుంది. ముఖ్యంగా చంచల్‌గూడ, సంతోష్‌నగర్, నల్గొండ క్రాస్‌రోడ్స్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫోటో ప్రదర్శనను ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు రూపకల్పన, నిర్మాణ దశలు, ఇంజినీరింగ్ విశేషాలను ప్రతిబింబించే చిత్రాలను ఆయన ఆసక్తిగా వీక్షించారు. నగర అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టుల పురోగతిపై కూడా అధికారులతో చర్చించారు.అనంతరం ముఖ్యమంత్రి ఓపెన్‌టాప్ జీప్‌లో ఫ్లైఓవర్‌పై ప్రయాణిస్తూ నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనతో కలిసి ప్రయాణించి ప్రాజెక్టు ప్రత్యేకతలను వివరించారు. ఫ్లైఓవర్ ద్వారా నగరంలోని పలు ప్రాంతాల మధ్య అనుసంధానం మెరుగుపడటంతో పాటు వాహన దారులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుంది.ఈ కార్యక్రమంలో మంత్ర ులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహరుద్దీన్, పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, వేమ్ నరేం దర్ రెడ్డి, అసదుద్దీన్ ఒవైసీ, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బలాలా అహ్మద్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ అధికారులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా గద్వాల విజయలక్ష్మి



**హైదరాబాద్. సెప్టెంబర్ 03.** తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా గద్వాల విజయలక్ష్మిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ పదవికి క్యాబినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఈ బాధ్యతలు నిర్వహించిన చిన్నారెడ్డిని పదవి నుంచి తప్పించి ఆయన స్థానంలో గద్వాల విజయలక్ష్మిని నియమించారు.రాష్ట్ర ప్రభుత్వ కీలక నిర్ణయంతో గద్వాల విజయలక్ష్మికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలి బాధ్యతలు అప్పగించబడ్డాయి. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అమలు అంశాల్లో ఈ పదవికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా నియమితులైన నేపథ్యంలో గద్వాల విజయలక్ష్మి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేశారు. కొత్త బాధ్యతల దృష్ట్యా ఆమె తన పదవిని వీడినట్లు అధికార వర్గాలు తెలిపాయి.గద్వాల విజయలక్ష్మి రాజీనామాతో ఖాళీ అయిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవికి రాష్ట్ర ప్రభుత్వం నెరెళ్ల శారదను నియమించింది. మహిళల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణలో మహిళా కమిషన్ కీలక పాత్ర పోషిస్తుండగా, కొత్త నియామకంతో ఆ బాధ్యతలను నెరెళ్ల శారద చేపట్టనున్నారు. రాష్ట్రంలోని కీలక పదవుల్లో జరిగిన ఈ మార్పులు తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ప్రభుత్వం చేపట్టిన ఈ నియామకాలపై వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు స్పందిస్తున్నారు.

# 22-ఏ నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలి

- బాధిత ప్రజలకు న్యాయం చేయాలి: బండారి లక్ష్మారెడ్డి
- భూ యజమానుల ఇబ్బందులపై ఆందోళన
- ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్
- భారీగా పాల్గొన్న భూ బాధితులు



**మల్లాపూర్, సెప్టెంబర్ 03.** 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూముల సమస్యను పరిష్కరించి, బాధిత ప్రజలకు న్యాయం చేయాలని ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మల్లాపూర్‌లోని శివ హోటల్ వద్ద నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండారి లక్ష్మారెడ్డి, 22-ఏ పేరుతో ఏళ్ల తరబడి భూములపై ఆంక్షలు కొనసాగుతుండటంతో అనేక మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తమ సొంత భూములను విక్రయించలేక, నమోదు ప్రక్రియలు పూర్తి చేసుకోలేక భూ యజమానులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. భూములపై హక్కులు ఉన్నప్పటికీ నిషేధిత జాబితాలో కొనసాగించడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి అర్హులైన భూ యజమానులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల ఆస్తి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బండారి లక్ష్మారెడ్డి అన్నారు. 22-ఏ నిషేధిత జాబితాలో అనవసరంగా చేర్చిన భూములను తొలగించి బాధితులకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఘన్‌పూర్‌లో విద్యుత్ సేవలపై సమగ్ర సమీక్ష

- విద్యుత్ సరఫరా మెరుగుదలపై ప్రత్యేక దృష్టి
- భద్రతా ప్రమాణాల అమలుకు ఆదేశాలు
- వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష
- ఘన్‌పూర్ విభాగ కార్యాలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



**ఘన్‌పూర్, సెప్టెంబర్ 03.** తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ఘన్‌పూర్ విభాగంలో సమగ్ర క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరా, వినియోగదారుల సేవలు, నిర్వహణ కార్యకలాపాలు, ఆదాయ వసూళ్లు, విద్యుత్ భద్రత అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత ఘన్‌పూర్ విభాగ కార్యాలయం, విద్యుత్ ఆదాయ అధికారుల కార్యాలయం, శాఖ ఆధ్వర్యంలోని మరమ్మతుల కేంద్రాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ పరికరాల మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగదారులకు సకాలంలో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్వహణ సిబ్బందితో నేరుగా మాట్లాడిన కర్నాటి వరుణ్ రెడ్డి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, విద్యుత్ అంతరాయాలు, లోపాల నివారణ చర్యలు, నిర్వహణ పనులు, సిబ్బంది సౌకర్యాలపై సమీక్షించారు. విద్యుత్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కోసం తక్షణ సమాచార ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని, లోపాలను వేగంగా గుర్తించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని అధికారులకు సూచించా రు. విద్యుత్ భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేసిన ఆయ న, వదులుగా ఉన్న తీగలు, కిందికి వంగిన విద్యుత్ లైన్లు, దెబ్బతిన్న స్తంభాలు, పాడైన ఇన్సులేటర్లు, ప్రమాదకరమైన చెట్ల కొమ్మలను వెంటనే గుర్తించి తొలగి ంచాలని ఆదేశించారు. విద్యుత్ పంపిణీ పరికరాలు, లైన్లు, స్తంభాలు, భూసం బంధ వ్యవస్థల నిర్వహణను మరింత బలోపేతం చేయాలని సూచిం చారు. విద్యుత్ పనులు ప్రారంభించే ముందు ఒక నిమిషం పాటు ప్రమాదాల అంచనా వేసి భద్రతా చర్యలు పాటించాలని ఉద్యోగులకు సూచించారు. విని యోగదా రులు విద్యుత్ అంతరాయాలు, మీటర్ సమస్యలు, ఇతర ఫిర్యాదుల కోసం ఉచిత సేవా సంఖ్య 1912ను వినియోగించేలా విస్తృత ప్రచారం నిర్వహి ంచాల ని కర్నాటి వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులు, దరఖా స్తులు, కొత్త విద్యుత్ కనెక్షన్లు, లోడ్ మార్పులు వంటి అంశాలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. అనంతరం మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ పట్ల సంస్థ నిబద్ధతను చాటారు.

# మోడరన్ జిమ్ ను ప్రారంభించిన ఆలయ జితేంద్ర



**చాంద్రాయణగుట్ట, భారత జ్యోతి:** గౌలిపుర డివిజన్ దానయ్యనగర్ కమ్యూనిటీ హాల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మోడరన్ జిమ్ ను గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిహెచ్ఎంసి కార్పొరేటర్ నిధుల నుంచి ఈ జిమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బస్తివాసులు అశోక్, సాగర్, బాబా, సుదీప్, దిలీప్, సంజు, నరేష్, సుధాకర్ చంద్రకాంత్, శివ, బిజెపి సీనియర్ నాయకులు జమాల్పూర్ చంద్రశేఖర్, బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ జి .రఘుకాంత్ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఇ .సుమన్ కుమార్, కె .ప్రేమ్ రాజ్, జమాల్పూర్ అశోక్, కె.రాజ్ కుమార్, రమేష్ యాదవ్, నర్సింగ్, సాయి సందీప్, బొట్టు వెంకట్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగంపై కాంగ్రెస్ విధ్వంసం



- -కాంగ్రెస్ హయాంలో రైతన్నకు కన్నీళ్లే..
- -ములకలపల్లిలో దద్దరిల్లిన బీఆర్ఎస్ రైతు సదస్సు
- -రైతులు, కౌలు రైతులను మోసం చేసిన కాంగ్రెస్
- -100 రోజుల్లో నెరవేరుస్తామన్న 420 హామీలు.
- -రైతుబంధు లేదు.. రుణమాఫీ లేదు.. యూరియా కోసం తిప్పలు తప్పట్లేదు.
- -మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

**ములకలపల్లి, సెప్టెంబర్ 03.** 420 హామీలు, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేసిందని బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రస్థాయిలో మండిపడ్డాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ 420 మోసాలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా రెండో రోజు అశ్వారావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండలంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణతో పాటు రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై నాయకులు నిప్పులు చెరిగారు.

## రైతుల నోట్లో మట్టికొట్టారు

మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, కౌలు రైతుల నోట్లో మట్టికొట్టిందని ధ్వజమెత్తారు. అధికారంలోకి వస్తే 100 రోజుల లోపల 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని ఎన్నికల సమయంలో ఎన్నో మాయమాటలు చెప్పారని, కాంగ్రెస్ అధికారం చేపట్టి నేటికి 1000 రోజులకు పైగా అవుతున్నా ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా అన్నదాతలను దారుణంగా మోసం చేశారని దుయ్యబట్టారు. కేసీఆర్ పాలనలో పండుగలా సాగిన వ్యవసాయం, నేడు కాంగ్రెస్ చేతకానితనంతో దం డగలా మారిందన్నారు. రైతుబంధు ఇవ్వకుండా, రుణమాఫీ చేయకుండా ఉస ురు పోసుకుంటున్నారని, యూరియా కోసం రైతులు మళ్లీ ఇబ్బందులు పడే దౌర్భాగ్య పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**- మెచ్చా నాగేశ్వరరావు**

## ఆ గ్యారెంటీ కార్డులు ఎక్కడ పెట్టుకోవాలి?

బీఆర్ఎస్ నేత ఉప్పల వెంకటరమణ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన గ్యారెంటీ కార్డులను భద్రంగా దాచుకోమని చెప్పారని ఇప్పుడు ఆ దాచుకున్న గ్యారెంటీ కార్డులను రైతులు, కౌలు రైతులు ఎక్కడ పెట్టుకోవాలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు సమాధానం చెప్పాలని సూటిగా ప్రశ్ని ంచారు. ప్రజలను తప్పుదోవ పట్టించి, దొంగ హామీలతో గద్దెనెక్కిన ఈ కాం గ్రెస్ పార్టీని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పాతాళానికి తొక్కేందుకు ప్రజలు, రైతులు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. అడుగడుగునా అన్నదాతలను వంచి ంచిన ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, రాష్ట్రంలో రాబోయేది కచ్చితంగా కేస ఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ సద స్సులో మాజీ మండల పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ,రైతులు ,మండల నాయకులు, యువకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**- ఉప్పల వెంకటరమణ**

# పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు సర్టిఫికెట్లు త్వరగా జారీ చేయాలి

**భద్రాచలం. సెప్టెంబర్ 3.** పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే నిరుద్యోగ యువతకు అవసరమైన కులం, ఆదాయం, నివాస ధ్రువీక రణ పత్రాలను ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి 24 గంటల్లో జారీ చేయాలని భద్ర ాచలం నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు సరెళ్ల వెంకటేష్ డిమాండ్ చేశార ఓ.తెలంగాణ ప్రభుత్వం 7,437 పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిందని, దరఖాస్తులకు సెప్టెంబర్ 9 చివరి తేదీగా నిర్ణ యించిందని తెలిపారు. అయితే భద్రాచలం నియోజకవర్గంలో వందలాది మంది యువత గత 15 రోజులుగా సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా జాప్యం జరుగుతోందన్నారు.వీఆర్వో లు, ఆర్ఐ లు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పనుల్లో నిమగ్నమై ఉండటంతో సర్టిఫికెట్ల మంజూరులో ఆలస్యం జరుగుతోందని అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. దీంతో ముఖ్య ంగా గిరిజన, నిరుపేద యువత ఉద్యోగ దరఖాస్తు చేసుకునే అవకాశం కోల్పో యే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఎస్ ఐ ఆర్ పనులు, నిరుద్యోగ యువత భవిష్య త్తును వేర్వేరుగా పరిగణించి వెంటనే సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కోరారు. అ లాగే సర్టిఫికెట్లు అందక దర ఖాస్తు చేసుకోలేని అభ్యర్థులకు గడు వు పొడిగించేలా టి ఎస్ ఎల్ పి ఆర్ బితో ప్రభుత్వం చర్చించాలని వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై భద్రాచలం సబ్ కలెక్టర్ స్పందించి ఒక ఇద్దరు అధి కార ులను తహసిల్దార్ కార్యాల యంలో విధులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేసి, సర్టిఫికెట్లను వెంటవె ంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# బర్తరఫ్ నిర్ణయంపై కొండా సురేఖ ఆవేదన


- తనకు సమాచారం ఇవ్వకుండా తొలగించారని విమర్శ
- ముఖ్యమంత్రి తీరుపై అసంతృప్తి వ్యక్తం
- కాంగ్రెస్‌లో అంతర్గత పరిస్థితులపై సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 3.** మంత్రి పదవి నుంచి తనను తొలగించిన విధానం బాధాకరమని ఎమ్మెల్యే కొండా సురేఖ పేర్కొన్నారు. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బర్తరఫ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో ఉన్నప్పటికీ ఈ విషయాన్ని తనతో పంచుకోలేదని అన్నారు. తనను ఏ కారణంతో పదవి నుంచి తొలగించారో ఇప్పటికీ స్పష్టత లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి తనను తొలగించాలనే ఉద్దేశం లేదని, ముఖ్యమంత్రి పట్టుబట్టడంతోనే ఈ నిర్ణయం జరిగిందని ఆరోపించారు. తనపై కావాలనే కక్ష సాధింపు చర్యలు చేపట్టారని కొండా సురేఖ విమర్శించారు. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలు కష్టపడి పనిచేసిన తనను ఈ విధంగా పక్కనపెట్టడం బాధ కలిగించిందన్నారు. తనను బర్తరఫ్ చేయడంపై సరైన వివరణ ఇవ్వకుండా నిర్ణయం తీసుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. తన అభిప్రాయాలను పార్టీ పెద్దల ముందు ఇప్పటికే వెల్లడించానని, అయినప్పటికీ తన మాటకు ప్రాధాన్యం ఇవ్వలేదని చెప్పారు.రాష్ట్ర కేబినెట్‌లో ఉన్న మంత్రులందరూ సంతృప్తిగా లేరని కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. చాలా మంది తమ మనసులో ఉన్న అసంతృప్తిని బయటపెట్టలేకపోతున్నారని అన్నారు. ధైర్యంగా ముందుకు వచ్చి ప్రజల ముందు వాస్తవాలు చెప్పాలని ఆమె సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై రాష్ట్రవ్యాప్తంగా అసంతృప్తి ఉందని, దానిపై సమీక్ష నిర్వహించి లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తానే పదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ప్రకటించడం సరైన రాజకీయ సంస్కృతి కాదని ఆమె అభిప్రాయపడ్డారు. భవిష్యత్ ఎన్నికల్లో అభ్యర్థుల గురించి ముందుగానే వ్యాఖ్యానించడం కూడా తగదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీని, ఇందిరా గాంధీని విమర్శించిన పలువురు నేతలకు కూడా పార్టీ పదవులు లభించాయని గుర్తు చేశారు. తన విషయంలో మాత్రం వేరే ప్రమాణాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు.కొంతమంది నేతలపై తీవ్ర ఆరోపణలు వచ్చినప్పటికీ వారికి కీలక బాధ్యతలు అప్పగించారని కొండా సురేఖ అన్నారు. తనపై మాత్రం కావాలనే లక్ష్యంగా చేసుకుని చర్యలు తీసుకున్నారని విమర్శించారు. తన కుటుంబ సభ్యుడు సుమంత్‌పై నమోదు చేసిన కేసును ఉపసంహరించుకోవాలని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను కోరారు. కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేసే చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తనను బర్తరఫ్ చేసినట్లు ప్రచారంలో ఉన్న లేఖపై కూడా కొండా సురేఖ సందేహాలు వ్యక్తం చేశారు. ఆ లేఖలో సరైన చిరునామా, అధికారిక సంతకం లేవని పేర్కొన్నారు. అలాంటి పత్రాలను ఎవరు వైరల్ చేస్తున్నారో దర్యాప్తు జరగాలని కోరారు. అదే సమయంలో మహిళలకు, వెనుకబడిన వర్గాలకు కీలక పదవులు ఇవ్వడం సంతోషకరమని పేర్కొన్నారు. వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే చర్యలను స్వాగతిస్తున్నానని ఆమె తెలిపారు.

# 31 కీలక అజెండాలకు ఏపీ కేబినెట్ ఆమోదం


- రైతులు, మత్స్యకారులు, అమరావతి అభివృద్ధికి కీలక నిర్ణయాలు
- తోతాపురి మామిడి, పొగాకు రైతులకు ఆర్థిక చేయూత
- సాగునీరు, విద్యుత్, పారిశ్రామిక రంగాల ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్



**అమరావతి. సెప్టెంబర్ 3.** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో 31 కీలక అజెండా అంశాలకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయం, మత్స్యరంగం, సాగునీరు, విద్యుత్, అమరావతి అభివృద్ధి, పారిశ్రామిక రంగాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే పలు ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రైతులకు ఆర్థిక చేయూత అందించే అంశంపై కేబినెట్ ప్రత్యేకంగా దృష్టి సారించింది. తోతాపురి మామిడి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా రూ.281 కోట్ల నిధులు సమకూర్చే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అలాగే పొగాకు రైతులకు ప్రత్యక్ష నగదు బదిలీ విధానంలో రూ.94 కోట్ల ఆర్థిక సహాయం అందించేందుకు నిర్ణయం తీసుకుంది. మత్స్యరంగ అభివృద్ధికి తోడ్పడే రిజర్వాయర్ కేజ్ కల్చర్ పాలసీ-2026 ముసాయిదాకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.రాజధాని అమరావతి అభివృద్ధికి సంబంధించిన కీలక నిర్ణయాలు కూడా సమావేశంలో తీసుకున్నారు. శాఖమూరులో స్టేట్ పబ్లిక్ లైబ్రరీ, ఆడిటోరియం, గుడ్ గవర్నెన్స్ సంస్థలతో కూడిన 'అమరావతి సంగమం' నిర్మాణానికి రూ.759.79 కోట్ల పరిఎ ాలనా అనుమతి మంజూరు చేశారు. అమరావతిలో సిమెంట్ కాంక్రీట్ రోడ్ల స్థానంలో బీటీ రోడ్ల నిర్మాణం, అమరావతి రైల్వే కనెక్టివిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డు పనుల పురోగతిపై కూడా కేబినెట్ చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగునీటి రంగంలో పలు ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. కృష్ణా, ఎన్టీఆర్, గు ంటూరు, బాపట్ల జిల్లాల్లో వరదల అనంతర పునరుద్ధరణ, సాగునీటి వ్యవస్థల మెరుగుదలకు సంబంధించిన 78 పనులకు రూ.6 కోట్లకు పైగా పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. వెలిగొండ టన్నెల్-2లో టన్నెల్ బోరింగ్ యంత్రం తొలగింపు పనులకు రూ.11.63 కోట్ల నిధుల కేటాయింపునకు ఆమోద ం తెలిపారు. కాలువల నిర్వహణ, సాగునీటి హక్కుల అంశాలపై కూడా మంత్రివర్గం చర్చించింది.విద్యుత్ రంగానికి సంబంధించి ఏపీ ట్రాన్స్‌కో మధ్యకాలిక రుణాల కోసం రూ.950 కోట్ల ప్రభుత్వ హామీ ఇవ్వాలని నిర్ణయించారు. సీలేరు కాంప్లెక్స్‌లో ఏపీ జెన్‌కోకు ఫైర్ ప్రికాషనరీ ఫీజు మినహాయింపుకు ఆమోదం తెలిపారు. ఓక్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులో 800 మెగా వాట్ల కేటాయింపును రద్దు చేయడం, విండ్-సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టుల సామర్థ్యాల మార్పిడి అంశాలపై కూడా నిర్ణయాలు తీసుకున్నారు. విద్యుత్ సంస్థల రుణాలకు సంబంధించి కార్పొరేట్ గ్యారంటీల అంశాన్ని పరిశీలించారు. పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి, వివిధ ప్రభుత్వ సంస్థలకు భూ కేటాయింపులు, మార్కాపురంలో సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం, కడప జిల్లాలో ప్రధానమంత్రి కుసుమ్ పథకం కింద సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలపై కూడా కేబినెట్ చర్చించి ఆమోదం తెలిపింది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న ఈ నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి దోహదపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై హరీశ్‌రావు మండిపాటు

- హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేశారన్న మాజీ మంత్రి
- కౌడిపల్లి వేదికగా సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ సవాల్
- రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ అంశాలపై తీవ్ర విమర్శలు
- 22-ఎ భూములు, పీఏసీఎస్ అవినీతిపై విచారణ జరపాలని డిమాండ్



**మెదక్,సప్టెంబర్ 03.** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు రోజుల వైఫల్యాలను ఎండగడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కౌడిపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని బాండ్ పేపర్లపై హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు వెయ్యి రోజులు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. రూ.4 వేల పెన్షన్, రూ.15 వేల రైతుబంధు, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, విద్యార్థులకు భరోసా కార్డులు, ఆడపిల్లలకు స్కూటీలు, రెండు లక్షల ఉద్యోగాలు వంటి హామీలను ఇచ్చి ప్రజల నుంచి ఓట్లు పొందారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వారం రోజుల పాటు బీఆర్ఎస్ చేపడుతున్న నిరసనల ప్రధాన లక్ష్యం కాంగ్రెస్‌ను హామీల అమలుకు ఒత్తిడి చేయడమేనని స్పష్టం చేశారు. రుణమాఫీ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ సవాల్ విసిరిన హరీశ్‌రావు, కౌడిపల్లి మండలంలో అందరికీ రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. అదే రుణమాఫీ జరగలేదని తేలితే ముఖ్యమంత్రి రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారని, విద్యార్థులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బందిపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. 22-ఎ నిషేధిత జాబితాలో రైతుల భూములను చేర్చడం వల్ల భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. కౌడిపల్లి, మహమ్మద్‌నగర్ పీఏసీఎస్‌లలో జరిగినట్లు ఆరోపిస్తున్న అవినీతి వ్యవహారాలపై తక్షణ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీలను కోరారు. రైతుల భూములను నిషేధిత జాబితాలో పెట్టిన కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై రైతు గర్జన

- కల్లూరులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ
- 400 ట్రాక్టర్లతో రైతుల నిరసన ప్రదర్శన
- రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్న విమర్శ
- ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సండ్ర వెంకట వీరయ్య హెచ్చరిక



**కల్లూరు,, సెప్టెంబర్ 03.** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ రైతు గర్జన కార్యక్రమం నిర్వహించారు. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు సమస్యలపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం నియోజకవర్గంలో రాజకీయంగా చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు మేలు చేసే ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేదని సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేసిందని ఆరోపించారు. వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రైతులు ఎరువులు, విత్తనాలు, సాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రైతు గర్జన కారయ్రక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు సమస్యలపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పలువురు నాయకులు పేర్కొన్నారు. క ార్యక్రమం మొత్తం రైతు నినాదాలు, ఉత్సాహభరితంగా కొనసాగింది.

# ఎంజీఎంలో ఆధునిక అడిక్షన్ ట్రీట్మెంట్ కేంద్రం

- మత్తు వ్యసన బాధితులకు ప్రత్యేక వైద్య సేవలు
- యువతను సాధారణ జీవితంలోకి తీసుకురావడమే లక్ష్యం
- పడకల సామర్థ్యం 10 నుంచి 20కు పెంపు
- చికిత్స, కౌన్సెలింగ్‌తో వ్యసన విముక్తికి చర్యలు



**వరంగల్, సెప్టెంబర్ 3.** మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతను తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఆధునికీకరించిన అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ (ఏటీఎఫ్) కేంద్రాన్ని ప్రారంభించారు. ఈగల్ ఫోర్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా మద్యం, పొగాకు, గంజాయి తదితర మాదకద్రవ్యాలకు బానిసైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. యువతను వ్యసనాల బారినుంచి బయటకు తీసుకువచ్చి ఆరోగ్యకరమైన జీవన విధానంలోకి తీసుకురావడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశ మని అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం నేడు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ప్రధాన సమస్యగా మారిందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా యువతతో పాటు వారి కుటుంబాలు కూడా ఈ వ్యసనాల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలు, విక్రయాలపై డ్రగ్స్ కంట్రోల్ బృందాలు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, వ్యసనానికి గురైన వారిని శిక్షించడం మాత్రమే కాకుండా వారిని సంస్కరించి సమాజంలో తిరిగి నిలబెట్టేందుకు కూడా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఎంజీఎం ఆసుపత్రిలో అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ చొరవతో ఆసుపత్రి అధికారులు, సిబ్బంది సహకారంతో ఈ కేంద్రాన్ని మరింత ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. కేంద్రంలో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయడంతో పాటు పడకల సామర్థ్యాన్ని 10 నుంచి 20కు పెంచారు. బాధితులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేం దుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్రం లో ఇనుప గ్రిల్స్, సీసీటీవీ నిఘా వ్యవ స్థలను ఏర్పాటు చేశారు. అలాగే చికిత్స పొందుతున్న వారికి మానసిక ప్ర శా ంతత కలిగించేందుకు క్యారమ్ బోర్డు, చెస్ వంటి వినోద సౌకర్యాలను కూడా అందుబాటులో ఉంచారు. వ్యసన విముక్తి ప్రక్రియలో శారీరక ఆరోగ్యంతో పాటు మా

Published & Owner, Editor: Ch Jangaiah, Printing at Swarna Bharatha Jyothi Printers, Office Address. H.no. 7-2-B6/3/4 Malikarjuna nagar, Bairamalguda, Sagar Ring road, L.B.Nagar, Telangana, RNI No. APTEL/2007/20124, Cell: 9666282126, Email:swarnabharathajyothi2024@ gmail.com, Website: www.swarnabharathajyothi.com
Office ph no : 040: 45813316